షణ్ముఖ
SHANMUKHAVELUGU
APTEL 16448
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

## జి 7 దేశాల సదస్సులో పాల్గొనున్న మోడీ

### ప్రధాని మోడీ ఇటలీ పయనం

న్యూఢిల్లీ,జూన్13(షణ్ముఖవెలుగు): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటలీకి పయనమయ్యారు. ప్రధాని జార్జియా మెలోనీ ఆహ్వానం మేరకు ఆ దేశంలో ప్రారంభమైన జీ7 దేశాల వార్షిక సదస్సులో ఆయన పాల్గొన నున్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చేపడుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే. దీనిపై ఆయన హర్షం వ్యక్తంచేస్తూ

మిగతా 2లో..



సంపుటి : 1 సంచిక : 212 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 14 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు
VOLUME : 01 ISSUE : 212 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE June 14, 2024 PAGES : 8 PRICE : 3/-

శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండదు. నేటి నుంచి ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు స్థానాల్లోకి వస్తుంది.

# 16,347 టీచర్ పోస్టుల భర్తీ


### బాధ్యతలు స్వీకరించిన సిఎం చంద్రబాబు

### మెగా డిఎస్సీ.. ల్యాండ్ టైటిలింగ్‌పై మలి సంతకం

**పెన్షన్ 4వేలు పెంచుతూ మరో సంతకం**

**ఘనంగా స్వాగతం పలికిన అమరావతి రైతులు**


**తిరుమల నుంచి నేరుగా కనకదుర్గ దర్శనం**



అమరావతి,జూన్ 13(షణ్ముఖవెలుగు): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.41 గంటలకు సచివాలయం మొదటిబ్లాక్‌లోని తన ఛాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం హోదాలో సచివాలయానికి వచ్చిన చంద్రబాబుకు వివిధశాఖల ఉన్నతాధికారులు,

మిగతా 2లో..

# తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన



## తిరుమలను ఐదేళ్లలో భ్రష్టు పట్టించారు

**ఎపిని నంబర్‌వన్‌గా తీర్చి దిద్దుతా**

**తెలుగు రాష్ట్రాలకు పెద్దన్నగా ఉంటా**

**ఇరు రాష్ట్రాల అభివృద్ధికి సహకరిస్తా**

**సంపదను సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యం**

తిరుమల,జూన్ 13(షణ్ముఖవెలుగు): టిటిడి నుంచే పాలనా ప్రక్షాళన చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శ్రీవారి సమక్షంలో చెబుతున్నా.. నేను 5కోట్ల ప్రజల మనిషిని. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ 5 ఏళ్ళు ఎంతో ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడ్డారని అన్నారు. రాష్ట్రంలో ఇకపై పరదాలు, నియంత్రణ వుండదు. నేటి నుంచి ప్రజా పాలన ప్రారంభం అయ్యింది. గత 5ఏళ్లలో జరిగిన నష్టం అపారం. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్ళింది. 2047 నాటి భారత్ ప్రపంచంలోనే మొదటి రెండు

మిగతా 2లో..

## నీట్‌లో 1563 మందికి గ్రేస్‌మార్కుల తొలగింపు

**వారికి మరోమారు పరీక్షరాసే అవకాశం**

**లేదంటే గ్రేస్‌మార్కులు లేకుండా ఇంటర్వ్యూ**

**సుప్రీంకు తెలియచేసిన కేంద్ర ప్రభుత్వం**

**నీట్ కౌన్సిలింగ్‌పై స్టేకు సుప్రీం నిరాకరణ**

**విచారణ జూలై 8కు వాయిదా**



న్యూఢిల్లీ,జూన్13(షణ్ముఖవెలుగు): ఎంబీబీఎస్, బీడీఎస్..ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1500 మందికి పైగా అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. వారికి మళ్లీ పరీక్ష రాసే అవకాశం కల్పిస్తామని చెప్పింది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడంతో వీటిని కలిపారు. అయితే దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో పాటు నీట్ పరీక్షలో అక్రమాలపై ఆరోపణలు రావడంతో గతవారం కేంద్ర విద్యాశాఖ నలుగురు సభ్యులతో కమిటీ వేసింది. కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన

మిగతా 2లో..

## భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

**మరోమారు నియామకానికి ప్రధాని ఆమోదం**
**కాశ్మీర్‌లో ఉగ్రదాడులపై కేంద్రం సీరియస్**
**భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ సమీక్ష**
**ఉగ్రమూకలను ఏరేయాలని ఆదేశం**

న్యూఢిల్లీ,జూన్13(షణ్ముఖవెలుగు): ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో కేంద్రంలో నూతన సర్కారు కొలువు దీరింది. ఈ క్రమంలోనే దేశ భద్రత అంశానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకుంది.

మిగతా 2లో..





## వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్

### విచారణ 18కి వాయిదా

అమరావతి,జూన్13(షణ్ముఖవెలుగు): కీలక డాక్యుమెంట్లు మాయం చేశారని ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డిపై సీఐడీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా.. తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వాసుదేవరెడ్డి వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. వాసుదేవరెడ్డికి మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని సీఐడీ

మిగతా 2లో..

## బొకేలు, శాలువాలతో రావొద్దు

**ప్రతి జిల్లాలో అందరినీ నేరుగా కలుస్తా**

**20న పిఠాపురంలో పర్యటిస్తా: పవన్ కళ్యాణ్**

అమరావతి,జూన్13(షణ్ముఖవెలుగు): రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రముఖుల నుంచి సామాన్యుల వరకు అభినందనలు, శుభాకాంక్షలు వెల్లువెత్తున్నాయి. ఆయన్ను కలిసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు

మిగతా 2లో..



## శకుని పాచికల్లా ఎన్నికల ఫలితాలు

### ఇవిఎంలపై దేశవ్యాప్త చర్చ జరగాలి

### మండలిలో గట్టిగా పోరాటం చేసే దమ్ము ఉంది

### వైకాపా ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన జగన్



విజయవాడ,జూన్ 13(షణ్ముఖవెలుగు): ఎన్నికల ఫలితాలు శకుని పాచికల మాదిరి ఉన్నాయంటూ వైకాపా అధ్యక్షుడు జగన్ వివరించారు. ఈవీఎంలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో బీజేపీ, టీడీపీ, జనసేన హనీమూన్ నడుస్తోందని.. వారికి మరికొంత సమయం ఇచ్చి..తర్వాత పోరాడుదాం.. అంటూ ఎమ్మెల్సీలకు వివరించారు. శాసనసభలో అధికార పార్టీ నోరు కట్టడి చేసే అవకాశం ఉందని జగన్ అన్నారు. శాసనమండలిలోనైనా గట్టిగా ప్రభావం చూపాలని వైసీపీ ఎమ్మెల్సీలకు జగన్‌మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ సూచించారు. గురువారం వైఎస్ జగన్ వైసీపీ ఎమ్మెల్సీలతో భేటీ అయ్యారు.

మిగతా 2లో..

## అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

**వరుసగా మూడోసారి ప్రమాణం**




ఇటానగర్,జూన్13(షణ్ముఖవెలుగు): అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పెమా ఖండూ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడం వరుసగా ఇది మూడోసారి. ఆయనతో పాటు ఉపముఖ్యమంత్రిగా బిజెపికి చెందిన చౌనా మే కూడా ప్రమాణస్వీకారం చేశారు. అరుణాచల్ ప్రదేశ్ కెటి పర్నాయక్ వారితో

మిగతా 2లో..

## వలంటీర్ వ్యవస్థను రద్దుచేయలేదు

### వారి ద్వారానే పెన్షన్లు అందచేస్తాం

### ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా నిర్ణయాలు

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి




అమరావతి,జూన్13(షణ్ముఖవెలుగు): వలంటీర్ వ్యవస్థపై మంత్రి నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వాలంటీర్ వ్యవస్థపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే ఉత్కంఠ కొనసాగుతోంది. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు స్పందించారు. రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ఇంకా రద్దు కాలేదని స్పష్టం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో తాత్కాలికంగా వారిని విధుల నుంచి దూరం పెట్టినట్లు చెప్పారు. వాలంటీర్లు.. ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతున్న వ్యక్తులని పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వం ఈ వ్యవస్థపై సమీక్ష నిర్వహిస్తుందని, వారిని ప్రజాసేవ కోసం వినియోగించుకుంటుందని చెప్పారు. ప్రజలకు ఇంటి వద్దే పింఛను అందించే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కటిగా అన్ని హామీలు

మిగతా 2లో..

## జి 7 దేశాల సదస్సులో పాల్గొననున్న మోడీ

మొదటిపేజీ తరువాయి..

ఓ ప్రకటన విడుదల చేశారు. జీ7 చర్చల్లో భాగంగా కృత్రిమ మేధ, ఇంధనం, ఆఫ్రికా, మధ్యధరా, గ్లోబల్ సౌత్ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో పాల్గొనే ఇతర నేతలతో భేటీ అయ్యేందుకు ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. ఇటలీలోని బోర్గో ఎగ్నాజియా ప్రాంతంలోని ఓ లగ్జరీ రిసార్ట్‌లో జీ7 దేశాల సదస్సు (జూన్ 13–15) ప్రారంభమైంది. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు జో బైడెన్, ఇమాన్యుయేల్ మెక్రాన్, జపాన్, కెనడా, బ్రిటన్ ప్రధానులు ఫుమియో కిషిదా, జస్టిన్ ట్రూడో, రిషి సునాక్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ తదితర నేతలు ఇప్పటికే అక్కడికి చేరుకున్నారు. జార్జియా మెలోనీ వారికి స్వాగతం పలికారు. ఇదిలాఉండగా.. గతేడాది జపాన్‌లోని హిరోషిమా వేదికగా జరిగిన జీ7 దేశాల సదస్సుకు మోదీ హాజరైన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, ఇతర ప్రపంచ నేతలతో చర్చలు జరిపారు.

## వాసుదేవరెడ్డి బెయిల్ పిటిషన్



మొదటిపేజీ తరువాయి..

తరఫు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. అనంతరం పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన కోర్టు.. ఈ లోపు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. పీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూశానంటూ.. కంచికచర్ల వాసి గద్దె శివకఅష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువుల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలపై ఐపీసీ 427, 379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద సీఐడీ కేసు నమోదు చేసింది.

## బొకేలు, శాలువాలతో రావొద్దు



మొదటిపేజీ తరువాయి..

ప్రయత్నిస్తున్నారు. దీనిపై పవన్ కల్యాణ్ స్పందించారు. తనే స్వయంగా జిల్లాలవారీగా వచ్చి పార్టీ శ్రేణులు, అభిమానులను కలుస్తానని ప్రకటించారు. అలాగే తనకు ఆర్భాటాలు నచ్చవని, తనను కలిసేందుకు వచ్చేవారు బొకేలు, శాలువాలు తీసుకుని రావద్దని స్పష్టం చేశారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు, మేధావులు, నిపుణులు, సినీరంగంలో ఉన్నవారు, యువత, రైతులు ఇలా అందరూ నాకు అభినందనలు తెలుపుతున్నారు. ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. త్వరలోనే జిల్లాలవారీగా అందరినీ కలిసి మాట్లాడాలని నిర్ణయించుకున్నాను. నాకు అభినందనలు తెలియజేయడానికి వచ్చేవారు పూల బొకేలు, శాలువాలు తీసుకురావద్దని విజ్ఞప్తి చేస్తున్నా అని పవన్ తెలిపారు. తనను అఖండ మెజార్టీతో గెలిపించిన పిఠాపురం నియోజకవర్గంలో ఈనెల 20న పర్యటిస్తానని పవన్ కల్యాణ్ తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, స్థానిక కార్యకర్తలను కలుస్తానన్నారు. ఆ తర్వాత దశలవారీగా అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని చెప్పారు.

## శకుని పాచికల్లా ఎన్నికల ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీలు ఎలాంటి ప్రలోభాలకు లొంగొద్దని.. కేసులు పెట్టినా భయపడొద్దు.. అంటూ ఎమ్మెల్సీలకు సూచించారు. 40 శాతం ప్రజలు మనవైపే ఉన్నారంటూ గుర్తుచేశారు. మనం చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తున్నాయి.. అసెంబ్లీలో తమ నోరును కట్టడి చేసే అవకాశం ఉందని.. మండలిలో గట్టిగా పోరాడుదాం అంటూ జగన్ సూచించారు. ఇటీవల జరిగిన జనరల్ ఎలక్షన్‌లో ఘోర ఓటమిపాలైన వైసీపీకి, శాసనమండలిలో మాత్రం 39 మంది ఎమ్మెల్సీల బలం ఉంది. త్వరలో అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. శాసనమండలిలో అనుసరించాల్సిన వ్యూహంపై ఎమ్మెల్సీలకు దిశానిర్దేశర చేశారు. ప్రధానంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతోపాటు ఇతర కీలక బిల్లులను త్వరలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మరికొన్ని బిల్లులను కూడా ఉపసంహరించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలో శాసనసభలో బలం లేకపోయినా.. మండలిలో ఉన్న బలంతో ఆయా బిల్లుల విషయంలో ప్రభుత్వ నిర్ణయాల్ని ప్రశ్నిస్తూ ప్రతిఘటనకు అవకాశం ఉంటుంది. అలాగే అధికార పార్టీ ప్రవేశపెట్టిన బిల్లులు ఆమోదం పొందాలంటే మండలిలో తగినంత బలం ఉండాలి. ఈ క్రమంలో ప్రలోభాలకు లోనుకాకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని ఎమ్మెల్సీలకు వైఎస్ జగన్ సూచించినట్లు తెలుస్తోంది. ఇదిలాఉంటే.. రాష్ట్ర వ్యాప్త పర్యటనకు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సిద్ధమైనట్లు చర్చ జరుగుతోంది.. టీడీపీ నేతల దాడులకు గురైన బాధితులను పరామర్శించాలని ఎమ్మెల్సీల సమావేశంలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల తర్వాత జరిగిన దాడులపై కేంద్రానికి, రాష్ట్రపతికి ఫిర్యాదు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం..

## వలంటీర్ వ్యవస్థను రద్దుచేయలేదు



మొదటిపేజీ తరువాయి..

నెరవేరుతాయని తెలిపారు. శాఖలవారీగా శ్వేత పత్రాలు విడుదల చేస్తామన్నారు. అలాగే వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ పెన్షన్ అందిస్తామని అన్నారు. వలంటీర్లతో రాజీనామా చేయించి జగన్ రోడ్డున పడేశారని మండిపడ్డారు.

సచివాలయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చంద్రబాబు కేబినెట్ మంత్రులు తొలి అధికారిక మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడుమాట్లాడారు. ఏపీ ప్రజల్లో 5 సంతకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత భరోసా ఇచ్చారు. డీఎస్సీ మీద మొదటి సంతకం అని చెప్పారు...ఆ మాట నిలబెట్టుకున్నారు. జగన్ యువతను గంజాయి డ్రగ్స్‌కు బానిస చేశారు. ఈ రోజు నిరుద్యోగులకు చంద్రబాబు శుభవార్త ఇచ్చారు. 16307 పోస్ట్ లు భర్తీకి సంతకం చేశారు. జగన్ మెగా డీఎస్సీ వేస్తాం, ప్రతి ఏడు వేస్తాం అన్నారు అయితే డీఎస్సీ వేయకుండా నిరుద్యోగులను మోసం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం.ల్యాండ్, మైన్, సాండ్‌లను గత వైసీపీ ప్రభుత్వం లూటీ చేసింది. భవిష్యత్తులో ప్రజల ఆస్తులను కొల్లగొట్టే పరిస్థితి. అందుకే ఆ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పారు.రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారు. గత ప్రభుత్వం ప్రైవేటు ఆస్తులు తమ గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం చేసింది. పెన్షన్ల విషయంలో మాజీ సీఎం జగన్ ఎన్నో అబద్ధాలు చెప్పారు. పెన్షన్లపై మూడో సంతకం చేసి రూ.3 వేలు నుంచి 4 వెలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఆ పింఛనును అధించేందుకు 3 వ సంతకం పెట్టారు‘ అని నిమ్మల రామానాయుడు తెలిపారు.ఈ రాష్ట్రంలో 35 రూపాయలు పెన్షన్‌ను ఎన్టీఆర్ ప్రారంభించారు. రూ. 200 నుండి రూ. 2000 కు గతంలోనే చంద్రబాబు పెంచారు. జగన్ 1000 రూపాయలు 4 సంవత్సరాలకు పెంచారు దీనివల్ల రూ.30 వేలు నష్టం కలిగించారు. చంద్రబాబు పెన్షన్‌ను ఆయన హయాంలో 2800 రూపాయలు పెంచారు. వృద్ధులు, దివ్యాంగులను రాజకీయాలకు జగన్ వాడుకున్నారు. వారి ప్రాణాలు తీశారు. ఇంటికి పెన్షన్ ఇవ్వకుండా వారిని బలిగొన్నారు. జులై 1వ తేదీన 7 వేల రూపాయలు ఇంటి వద్ద పెన్షన్ ఇస్తాము. 4 వ సంతకం అన్న క్యాంటీన్ లు ఏపీలో ఏర్పాటు చేశారు. రోజుకు 3 పూటలా రుచికరమైన భోజనం, టిఫిన్ అందించాలని నిర్ణయించారు. తమిళనాడులో అమ్మ క్యాంటీన్‌ను అక్కడి డీఎంకే ప్రభుత్వం కొనసాగించింది. 5 వ సంతకం యువత కోసం స్కిల్ సెన్సెస్ చేయాలని చేశారు. యువత లోని వినూత్న స్కిల్స్ పైన చంద్రబాబు చర్చించారు. అందుకే స్కిల్ సెన్సెస్ కోసం 5 వ సంతకం చేశారు. డిపా÷–టం÷–మెంట్ వారీగా రివ్యూ చేసి పరిస్థితి తెలుసుకొని శ్వేత పత్రాలు ఇస్తాం. జులై నెల ఒక్క నెలల్లోనే రూ.5000 కోట్లు పెన్షన్ల కోసం అవసరం అవుతాయి. మంత్రి పవన్ కళ్యాణ్, చంద్రబాబు, పురంధేశ్వరి మీటింగ్ చూస్తే ఆ పాలనకు, ఈ పాలనకు తేడా కనిపిస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## నీట్‌లో 1563 మందికి గ్రేస్‌మార్కుల తొలగింపు



మొదటిపేజీ తరువాయి..

1563 విద్యార్థులపై ఈ కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. కమిటీ నిర్ణయాలను కేంద్రం గురువారం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. ‘కోల్పోయిన సమయానికి పరిహారంగా గ్రేస్ మార్కులు పొందిన ఆ 1563 మంది విద్యార్థుల స్కోర్ కార్డులను రద్దు చేయాలని కమిటీ నిర్ణయించింది. వారికి మళ్లీ పరీక్ష రాసేందుకు అవకాశం కల్పిస్తాం. జూన్ 23న పరీక్ష నిర్వహించి ఈ నెల 30వ తేదీలోగా వారి ఫలితాలను ప్రకటిస్తాం‘ అని ధర్మాసనానికి కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాతే కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపింది. ఒకవేళ మళ్లీ పరీక్ష రాయొద్దని అనుకునే వారు.. గ్రేస్ మార్కులు లేకుండా ఒరిజినల్ మార్కులతో కౌన్సెలింగ్‌కు వెళ్లొచ్చని పేర్కొంది. ఇక, నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ జరిపింది. వెబ్ కౌన్సెలింగ్‌పై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. కౌన్సెలింగ్ యథాతథంగా ఉంటుందని చెప్పిన ధర్మాసనం.. ఈ పిటిషన్లపై రెండు వారాల్లోగానే సమాధానం చెప్పాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ కి నోటీసులు జారీ చేసింది. అనంతరం దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. జులై 6వ తేదీ నుంచి నీట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు రాశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ వ్యవస్థాపకుడు అలఖ్ పాండే దీనిపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ విద్యార్థులకు ర్యాండమ్‌గా 70 నుంచి 80 మార్కులు కలిపారని అన్నారు. ఇదిలావుంటే నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతించారు. నీట్ లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. నీట్ పరీక్షల్లో సమస్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విషయంలో.. రాజకీయాలు చేయొద్దని సూచించారు. 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు రాశారని చెప్పారు. వీరిలో 15వందల 63 మంది విద్యార్థులకు సంబంధించిన సమస్యను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దేశంలో నీట్, ఏఇఇ, తదితర పరీక్షలను విజయవంతగా నిర్వహిస్తోందన్నారు మరోవైపు 15వందల 63 మంది విద్యార్థుల గ్రేస్ మార్కులను తొలగిస్తున్నట్లు తెలిపింది. వీరికి జూన్ 23న మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. మళ్లీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈమెయిల్, మెసేజ్ ల ద్వారా సమాచారం అందిస్తామని తెలిపింది

## తిరుమల నుంచి పాలనా ప్రక్షాళన

మొదటిపేజీ తరువాయి..

స్థానాల్లోకి వస్తుంది. 2047 విజన్‌తో ముందుకు వెళ్తానిని ప్రకటించారు. ఏపీ దేశంలోనే నెంబర్ 1న రాష్ట్రంగా ఉండాలి. తెలంగాణ అభివృద్ధి చెందాలి. తెలుగు రాష్ట్రాలకు పెద్దగా రెంటికీ మంచి జరిగేలా చూస్తానని అన్నారు. గురువారం ఉదయం చంద్రబాబు కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశుని దర్శనం అనంతరం మీడియా తో మాట్లాడిన ఆయన.. శ్రీవారి ఆశీస్సుల కారణంగానే తమ కూటమి విజయం సాధించిందన్నారు. రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారని.. 93 శాతం స్ట్రైక్ రేట్ గతంలో ఎప్పుడూ రాలేదన్నారు.తన ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు.. కేంద్ర మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరయ్యా రన్నారు. తాను ఏ కార్యం చెయ్యాలన్నా ముందుగా తన కుల దైవమైన వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందుతానని చంద్రబాబు చెప్పుకొచ్చారు. 2003లో స్వామి వారికి వస్త్రాలు సమర్పించేందుకు వచ్చే సమయంలో నాపై క్లైమోర్ మైన్‌లతో దాడి చేశారు. ఆ దాడిని చూస్తే ఎవరు బ్రతకరు. కానీ శ్రీవారి ఆశీస్సులతో బయటపడ్డాను. దేవాన్ష్ పుట్టినరోజు నాడు శ్రీవారి అన్నదానానికి ప్రతి ఏటా విరాళం ఇస్తున్నాం. నేను ప్రతి రోజు గంటల తరబడి పూజలను చెయ్యను. ఒక్క నిమిషం మాత్రమే ధ్యానం చేస్తాను. శ్రీవారిని ఒక్కటే కోరుకుంటా. రాష్ట్ర ప్రజలు బాగుండాలి. దేశం అభివృద్ధి చెందాలి. సంపదను సృష్టించి పేద ప్రజలకు పంచే అవకాశం ఇవ్వాలని కోరుకుంటానని అన్నారు. హైదరాబాద్‌ని 1.0 విజన్‌తో అభివృద్ధి చేశాను. అప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ప్రపంచంలోని దేశాధినేతలు హైదరాబాద్‌కి వచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. వ్యాపారం పెట్టించా. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలని పిలుపునిచ్చా.. నా పిలుపు మేరకు ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. దురదృష్టం వల్ల అమరావతి,



నేను జైలులో ఉన్నప్పుడు నన్ను ఆదుకున్నది కుటుంబ వ్యవస్థనే. తిరువళ్ళ శనివారాల్లో ఉపవాసం వుండి స్వామి వారికి పూజలు చేస్తాం. స్వామి వారి దర్శనానికి వచ్చే వాళ్ళు మళ్ళీ మళ్ళీ వచ్చి స్వామి వారిని దర్శించుకుంటుంటారు.

మన రాష్ట్రం, దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా శ్రీవారి ఆలయాలు నిర్మించే విధంగా ముందుకు వెళ్తాం.' అని చంద్రబాబు చెప్పారు. పేదరికంలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తా. ఆర్థిక అసమానతలు లేని విదంగా చర్యలు చేపడుతాం. టీటీడీతోనే ప్రక్షాళన ప్రారంభం అవ్వాలి. నా పర్యటనలోనూ పరదాలు కడుతున్నారు. టీటీడీలో పెద్ద ఎత్తున్న అవకతవకలు జరిగాయి. జనాలనూ నా దగ్గరకు రానివ్వకుండా కర్ఫ్యు వాతావరణం సృష్టించారు. నా కుటుంబానికి నేను ఏమి ఇవ్వాల్సిన అవసరం లేదు. 30 ఏళ్ల క్రితమే వాళ్ళకి పోలవరం పడకేసింది. ఈ రెండింటిని అభివృద్ధి చెయ్యాలి. తిరుమల ఒక పవిత్రమైన దివ్య క్షేత్రం. తిరుమలని అపవిత్రం చెయ్యడం భావ్యం కాదు. వైకుంఠం ద్వారా స్వామి వారిని దర్శించుకోవడం మంచి అనుభూతిని ఇస్తుంది. తిరుమలని ప్రక్షాళన చేస్తా. దేశం గర్వపడేలా ప్రక్షాళన జరుగుతుందన్నారు. తిరుమలని దరిద్రపు ప్రాంతంగా తయారు చేశారు. గత ఐదేళ్లలో తిరుమలలో వీరు చెయ్యని అరాచకం లేదు. తిరుమల కొండపై అపచారం చేసిన వాళ్ళు ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు. మంచిని ప్రోత్సహిస్తా.. రౌడీయిజాన్ని అణచి వేస్తా' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో తిరుమలలో అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంతో పాటు, ఔషధ మొక్కలను పెంచి అభివృద్ధి చేశామని అన్నారు. తిరుమలకు వస్తే ఆరోగ్యం పెరగాలి అన్నదే తన సంకల్పం అన్నారు.

## భద్రతా సలహాదారుగా అజిత్ దభోల్

మొదటిపేజీ తరువాయి..

జాతీయ భద్రత సలహాదారుగా విశ్రాంత ఐపీఎస్ అధికారి అజిత్ దభోల్ ను మరోసారి నియమించింది. 'ఎన్ఎస్ఏ'గా ఆయన నియామకానికి క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోద ముద్ర వేసింది. దీంతోపాటు విశ్రాంత ఐఏఎస్ అధికారి పీకే మిశ్రాను ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి పదవిలో కొనసాగిస్తూ.. అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. జూన్ 10 నుంచి మొదలుకొని ప్రధాని మోదీ పదవీకాలం పూర్తయ్యేవరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేవరకు డోభాల్ ఎన్ఎస్ఏగా ఉంటారని సిబ్బంది వ్యవహారాలశాఖ పేర్కొంది. పదవీకాలంలో ఆయనకు క్యాబినెట్ మంత్రి హోదాను కేటాయిస్తారు. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే తొలిసారి అధికారంలో వచ్చిన సమయంలో 2014 మే 30న అజిత్ దభోల్ తొలిసారి ఎన్ఎస్ఏగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేశారు. ఉమ్మడి ఉత్తరప్రదేశ్‌లో 1945లో జన్మించారు. 1968 బ్యాచ్‌కేరళ కేడర్ ఐపీఎస్ అధికారిగా వృత్తిజీవితం మొదలుపెట్టి.. 2005లో ఐబీ డైరెక్టర్‌గా పదవీవిరమణ పొందారు. 2014లో మోదీ ప్రభుత్వంలో అయిదో జాతీయ భద్రత సలహాదారుగా నియమితులయ్యారు. 2016లో పీఓకేలో భారత్ జరిపిన లక్షిత దాడులు, 2019లో బాలాకోట్ వైమానిక దాడుల్లో కీలకంగా వ్యవహరించారు. డోక్లాం విషయంలో చైనాతో పరిస్థితులను చక్కబెట్టడంలో కృషి చేశారు. జమ్ముకశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రదాడిపై ప్రధాని నరేంద్ర మోదీ ఆరా తీశారు. అక్కడి భద్రతపై సమీక్ష జరిపారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు అవసరమైన సామర్థ్యాన్ని మరింతగా పెంచుకోవాలని అధికారులకు సూచించారు. గత నాలుగు రోజులుగా జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులు జరుగుతున్నాయి. భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు ముష్కరులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. పాకిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులే ఈ దాడులకు తెగబడుతున్నట్టు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికే కొందరి ఊహా చిత్రాలనూ విడుదల చేశారు. ఈ క్రమంలోనే మోదీ అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ భేటీలో అజిత్ దోవల్ మోదీ అక్కడి స్థితిగతులూ పూర్తి స్థాయిలో వివరించారు. సాయుధ బలగాలు ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఎలాంటి చర్యలు చేపడుతుందో కూడా తెలిపారు. ఈ మేరకు మోదీ కొన్ని సూచనలు చేశారు. అవసరమైనతే భారీ మొత్తంలో సాయుధ బలగాలను మోహరించి ఉగ్రవాదుల్ని ఏరి వేయాలని ఆదేశించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. దీనిపైనే మోదీ అమిత్ షాతో కూడా మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాతోనూ ప్రధాని మోదీ మాట్లాడారు. స్థానిక అధికార యంత్రాంగం ఉగ్రదాడులను అడ్డుకునేందుకు ఎలాంటి చర్యలు చేపడుతోందో అడిగి తెలుసుకున్నారు. దొడ జిల్లాలో మరోసారి ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఓ సైనికుడు గాయపడ్డాడు. దొడ జిల్లాలో ఇలా దాడి జరగడం రెండోసారి. నాలుగు రోజుల్లో నాలుగు సార్లు జమ్ముకశ్మీర్‌లో కాల్పుల మోత మోగింది. జూన్ 9వ తేదీన రేసీ జిల్లాలో ఓ బస్సుపై ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ ఘటనలో 9 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఆ తరవాత భద్రతా బలగాలు ఉగ్రవేట మొదలు పెట్టాయి. కథువా జిల్లాలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే ఎన్‌కౌంటర్ జరిగింది. దొడలో ఎత్తైన పర్వతాల్లో నలుగురు ఉగ్రవాదులు నక్కి ఉన్నారు. అక్కడి వరకూ వెళ్లి వాళ్లను మట్టుబెట్టడం సవాల్‌గా మారుతోంది. చత్తర్‌గల్లా వద్ద వాళ్ల కోసం గాలిస్తుండగా ఉన్నట్టుండి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు ఉగ్రవాదులు. ఈ ఘటనలో రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన ఐదుగురు సైనికులతో పాటు ఓ సీనియర్ పోలీస్ అధికారి గాయపడ్డారు.

## అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణస్వీకారం చేయించారు. పెమా ఖండూతో పాటు మరో 11 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఖండూ సహా మరో పది మంది క్యాబినెట్ మంత్రులు బియురామ్ వాఘ్, న్యాటో దుకామ్, గాబ్రియేల్ డెన్వాంగ్ వాంగ్సు, వాంగ్కి లోవాంగ్, పసాంగ్ దోర్జీ సోనా, మామా నటుంగ్, దాసంగ్లు పుల్, బలో రాజా, కెంటో జిని మరియు ఓజింగ్ టేసింగ్ ఉన్నారు. ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, జెపి.నడ్డా, కిరణ్ రిజిజు, అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, తదితర ప్రముఖులు హాజరయ్యారు.



## 16,347 టీచర్ పోస్టుల భర్తీ

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగ సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు.. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి మెగా డీఎస్సీ దస్త్రంపై సీఎం మొదటి సంతకం చేశారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు ÷ల్‌పై రెండో సంతకం, సామాజిక పింఛన్ల రూ.4వేలకు పెంపు దస్త్రంపై మూడో సంతకం, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగు, నైపుణ్య గణనపై ఐదో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు సిఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు సచివాలయానికి వెళ్తున్న సీఎం చంద్రబాబుకు అమరావతి రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా పూలు చల్లి మహిళలు హారతులు పట్టారు. సీడ్ యాక్సెస్ రోడ్డు ప్రారంభంలో భారీ పూలదండలతో ఆయనకు స్వాగతం పలికారు. వారిని చూసిన చంద్రబాబు తన కాన్వాయ్ నుంచి దిగి రైతులకు అభివాదం చేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు ప్రయాణించే రోడ్డుమార్గం మొత్తం అమరావతి రైతులు పూలతో నింపేశారు. సీడ్ యాక్సెస్, మందడం, వెలగపూడి రోడ్ల మీదుగా సచివాలయం వరకు రకరకాల పూలతో రహదారులు నిండిపోయాయి. ఐదేళ్ల తర్వాత అమరావతి అభివృద్ధికి అడుగులు పడనుండడంతో చిన్న, పెద్ద, కులం, మతం తేడా లేకుండా స్వాగతం పలికారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొనడంతో



మందడంలో భారీ జన సందోహం నెలకొంది. పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అంతకుముందు చంద్రబాబు విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఇంద్రకీలాద్రికి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమల పర్యటన ముగించుకొని ఇంద్రకీలాద్రికి చేరుకున్న సీఎంకు దేవాదాయ శాఖ కమిషనర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఆలయ ఈవో ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విమానయాన రంగాన్ని ఆధునీకరిస్తాం

**పేదలకు అందుబాటులోకి విమాన సర్వీసులు తెస్తాం**

**కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ నాయుడు**

**నమ్మకంతో బాధ్యత అప్పగించిన మోదీ, చంద్రబాబులకు కృతజ్ఞతలు**

న్యూఢిల్లీ,జూన్13(షణ్ముఖవెలుగు): కింజారపు రామ్మోహన్ నాయుడు కేంద్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని తన కార్యాలయంలో మధ్యాహ్నం 1:10 గంటల సమయంలో కేంద్ర పౌర విమానా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. దేశంలో అత్యంత పిన్న వయసులో కేంద్ర కేబినెట్ మంత్రి పదవి రామ్మోహన్ చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. శ్రీకాకుళం ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. సీఎం చంద్రబాబు తనకు కేంద్ర మంత్రిగా అవకాశం ఇచ్చారన్నారు. తనపై నమ్మకంతో ప్రధాని నరేంద్ర మోదీ.. పౌర విమానయాన శాఖ అప్పగించారన్నారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్ని శాఖలను మోదీ కోరారని మంత్రి చెప్పుకొచ్చారు. 'కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం చాలా ఆనందంగా ఉంది. భగవంతుడు, మా నాన్న ఎర్రన్న నాయుడు ఆశీస్సులు నాకు ఉన్నాయి. బాధ్యత రావడానికి కారణమైన చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, శ్రీకాకుళం తెలుగు ప్రజలకు ధన్యవాదాలు. పౌర విమానయాన శాఖ కేటాయించిన మోదీకి కృతజ్ఞతలు. దేశంలో, ప్రపంచంలో అత్యధికంగా అభివృద్ధి సాధిస్తున్న రంగం విమానయాన రంగం. యువతకు బాధ్యత ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని మోదీ నాకు ఈ బాధ్యత అప్పగించారు. నా శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తాను. 100 రోజుల ప్రణాళిక తయారు చేస్తాం. 2047 నాటికి సివిల్ ఏవియేషన్‌లో ఏ కార్యక్రమాలు చేపట్టాలో ప్రణాళికలు రూపొందిస్తాం అని వివరించారు. అలాగే సామాన్య ప్రయాణికుల కోసం ఈస్ ఆఫ్ ఫ్లయింగ్‌పై దృష్టి పెడతాం. పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖను నిర్వహిస్తాం. భవిష్యత్తులో 100 శాతం పర్యావరణ హితంగా మంత్రిత్వ శాఖ కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని రామ్మోహన్ చెప్పారు. 'ఎయిర్ పోర్టుల నిర్మాణం వేగంవంతం చేస్తాం.



సామాన్యులకు విమానయాన రంగాన్ని చేరువ చేస్తాం. విమానయాన రంగానికి పునాదులు వేసిన వ్యక్తి అశోక్ గజపతి రాజు. ఉడాన్ స్కీమ్ ద్వారా సామాన్యులకు విమాన ప్రయాణం చేరువైంది. జ్యోతిరాదిత్య సింధియా సూచనలు తీసుకున్నాను. డీజీ యాత్రను విమానాశ్రయా లకు విస్తరిస్తాం. సివిల్ ఏవియేషన్ ఆఫ్ ఇండియా బెస్ట్‌గా తీర్చిదిద్దుతాం అన్నారు. మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్స్. వారిద్దరి లిడర్ షిప్‌లో పౌర విమానయాన శాఖను ముందుకు తీసుకువెళతాను. భోగాపురం ఎయిర్ పోర్టును రికార్డు సమయంలో పూర్తి చేసి విమానాలు ల్యాండ్ చేస్తాం. విజయవాడ, తిరుపతికి కనెక్టివిటీ పెంచుతాం. రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు అభివృద్ధి చేస్తానని వివరించారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంట్‌ను ఏపీ నుంచి ప్రారంభిస్తాను. ఏపీ, తెలంగాణ సహా రాష్ట్రాల వారిగా విమానాశ్రయాల అభివృద్ధిని వేగవంతం చేస్తాం. విజయవాడ టెర్మినల్ నిర్మాణం పూర్తి చేస్తాం. విజయవాడ ఎయిర్ పోర్టు కనెక్టివిటీ పెంచుతాం' అని కేంద్ర మంత్రి రామ్మోహన్ వెల్లడించారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# చెరువులనూ వదల్లా




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జూన్ 13)**

గ్రామాల బాగు కోసం తాతల నాడు చెరువులు తవ్వారు. ఇప్పుడు అక్రమార్కులు కొందరు వాటిని పూడ్చి వేస్తున్నారు. వర్షపు నీటితో కళకళలాడుతూ ప్రజలకు ఉపయోగ పడాల్సిన చెరువులు ఆక్రమణల కారణంగా కనుమరుగై పోతున్నాయి.

**రెండు మండలాల్లో..** యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లో అక్రమార్కులు చెరువుల భూములు దర్జాగా కబ్జా చేస్తున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి గతంలో చెరువులను సర్వే చేసి వాటి పూర్తి విస్తీర్ణం వరకు హద్దులు నిర్ణయించి బౌండరీ పేరుతో ట్రెంచ్లు తవ్వారు. ఇందు కోసం లక్షలాది రూపాయలు ఇరిగేషన్ శాఖ ఖర్చు పెట్టింది. కానీ ట్రెంచ్లు తీసిన తర్వాత అక్రమార్కులు





వాటిని మళ్లీ పూడ్చివేసి సాగు చేస్తున్నారు. ఇదంతా అధికారులు చూసినా చేసేదేమీలేక మిన్నకుండిపోతున్నారు. ఈ రెండు మండలాల్లో అధికారిక లెక్కల ప్రకారమే వివిధ చెరువుల్లో 650 ఎకరాలను ఆక్రమించి చెరువు భూములను సాగు చేస్తున్నారు. వాటిలో కొంత తొలగించామని అధికారులు లెక్కలు చూపుకుంటున్నా ఆదంతా అవాస్తవమని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే తెలిసిపోతుంది.

**యర్రగొండపాలెం మండలంలో అక్రమాలు ఇలా..** యర్రగొండపాలెం మండలంలోని యర్రగొండపాలెం, మిల్లంపల్లి, కొలుకుల, గురిజేపల్లి, అమానుగుడిపాడు తదితర గ్రామాల్లో చెరువులను పలువురు సాగు భూములుగా మార్చారు. అధికారుల లెక్కల ప్రకారం కొలుకుల గ్రామంలోని చెరువులో ఎక్కువగా 68.68 ఎకరాల్లో చెరువును ఆక్రమించారు. అమానుగుడిపాడు చెరువులో కూడా 51.35 ఎకరాల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయి. మురారిపల్లి చెరువులో ఆక్రమణలు జరిగినా అధికారులు మిన్నకుండిపోవటానికి కారణమేమి టని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిల్లంపల్లి చెరువులో 28.13 ఎకరాలు, గురిజేపల్లి చెరువులో 14.22, వీరభద్రాపురం చెరువులో 5 ఎకరాలు సాగు చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు చెబుతున్నారు.

ఇలా మొత్తం మండలంలో 225 ఎకరాలు చెరువు భూమి సాగు భూమిగా మారింది. కానీ గుర్తించిన పూర్తి వివరాలు వెల్లడించడం లేదు. పైగా అన్ని చెరువుల్లో కూడా ఆక్రమణదారులు వ్యవసాయ బోర్లు వేసుకొని దర్జాగా సాగు చేసుకుంటున్నారు. చెరువులు నిండినా బోర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వాటికి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి విద్యుత్ అధికారులు పరోక్షంగా చెరువుల నష్టానికి సహకరిస్తున్నారు. పైగా తమకు దరఖాస్తులో చూపే సర్వే నెంబర్ భూమి అనుకుంటాము తప్ప చెరువులని తమకు తెలియదు కదా అని సాకులు చెబుతున్నారు.

**పుల్లలచెరువు మండలంలో ఇలా..** పుల్లలచెరువు మండలంలో ఎక్కువగా చెరువులపైనే అక్రమార్కుల కన్నుపడింది. మండలంలోని మొత్తం చెరువుల్లో 425.23 ఎకరాల్లో ఆక్రమణకు గురై వ్యవసాయ భూములుగా మారాయి. కానీ ఈ విస్తీర్ణం ఇంకా ఎక్కువగానే ఉంటున్నా అధికారులు పూర్తి స్థాయి అక్రమాలను బయట పెట్టడం లేదు. పుల్లలచెరువు మండలంలోని రాచకొండ బురకారెడ్డి చెరువులో 45 ఎకరాలు, చాపలమడుగు చెరువులో 65.51, యండ్రపల్లి చీమలదిన్నె చెరువులో 30, గంగవరంలోని చీకటి చెరువులో 42.50 ఎకరాల్లో చెరువులు సాగు భూములుగా మారిపోయాయి. మొత్తం 35 చెరువుల్లో కేవలం 6 చోట్ల మాత్రమే చెరువులు సక్రమంగా ఉండగా మిగిలిన అన్నిచోట్ల కలిపి 425.34 ఎకరాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. చాపలమడుగు, గంగవరం చీకటి చెరువుల్లో వ్యవసాయ బోర్లు విచ్చలవిడిగా వేసి సాగు చేయటం, వాటికి విద్యుత్ శాఖాధికారులు కనెక్షన్లు ఇవ్వడం విశేషం. చీకటి చెరువులో 14 బోర్లు వేసి సాగు చేస్తున్నారు. పుల్లలచెరువులో గ్రామం మధ్యలో ఉన్న కాటివీరన్న చెరువును పూడ్చి మరీ అక్రమంగా కట్టడాలు కడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు శూన్యం. గ్రామస్తులు ఫిర్యాదు చేసినా రెవెన్యూ అధికారులు వారి జోలికి రావడం లేదు. కట్టే ప్రతి ఇల్లూ వెనుకెనుకకు జరుగుతూ చెరువును పూడ్చుకుంటూ వెళుతున్నారు. చెరువు అలుగు ఇప్పుడు అదృశ్యమవుతోందంటే ఆక్రమణలు ఏ స్థాయిలో ఉన్నాయో ఇట్టే అర్థమవుతోంది. చెరువుతట్టు భూములకు, అలుగు భూములకు కూడా కొందరు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇవ్వడం, వాటిని అడ్డుపెట్టుకొని కోర్టులకు వెళ్లి స్టేలు తీసుకురావడం పరిపాటిగా మారింది.

**హద్దుల పేరుతో లక్షల నిధులు వృథా..** గతంలో అన్ని మండలాల్లో చెరువులన్నీ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించారు. వారు గుర్తించి అక్రమాల వివరాలు తీసుకున్న జిల్లా అధికారులు ఇరిగేషన్ శాఖ ద్వారా చెరువుల్లో హద్దులు నిర్ణయించి చెరువుల చుట్టూ ట్రెంచ్ లు తీశారు. ఇందుకోసం లక్షల రూపాయలను గ్రామాల్లో కాంట్రాక్టర్లకు కట్టబెట్టారు తప్ప ఇవన్నీ దుర్వినియోగమయినట్లే. తీసిన బౌండరీలు కొంత అయితే బిల్లు చేసింది రెట్టింపుగా కనిపిస్తోంది. మరోవైపు హద్దులు తీసిన తర్వాత మరలా వాటిని పూడ్చివేసి ఇప్పటిలాగానే ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్నారు.

కొన్నిచోట్ల కాంట్రాక్టర్లే స్వయంగా రైతులతో మాట్లాడి మా పని ముగిసే వరకు మౌనంగా ఉండండి.. మేము బిల్లులు చేయించుకున్న తర్వాత మరలా యథావిధిగా చేసుకోండి అంటూ చెబుతున్నారు. లోతు తక్కువగా తూతూ మంత్రంగా పనులు చేసిన చెరువులు కూడా ఉన్నాయి. మొత్తానికి గ్రామాల్లో నీటి వనరులుగా పూర్వం నుంచి ఉన్న చెరువులు ఇప్పుడు అక్రమార్కుల చెరతో ఉన్నాయి. వారి నుంచి చెరువులకు వైభవం తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై చిన్న నీటిపారుదల శాఖ డీఈ జి మురళీ మోహనను వివరణ కోరగా చెరువు భూముల ఆక్రమణదారులకు నోటీసులివ్వనున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల సహకారంతో చెరువు భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు.

# బక్రీద్ అంటే సెంటిమెంట్

## ఎమ్మెల్యే కాకముందు ఓ రాజకీయ కార్యకర్తగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పవిత్ర బక్రీదు పర్వదినం రోజే ఇంటింటి మహాపాదయాత్ర ప్రారంభించా

## 141 రోజుల ఇంటింటి మహా పాదయాత్ర జీవితంలో మరపురాని, మధురమైన ఘట్టం

## బారాషాహీద్ దర్గాలో బక్రీదు పండుగ ఏర్పాట్లు పరిశీలన అధికారుల సమీక్షా సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 13)**

కార్పొరేషన్ కమీషనర్, గ్రామాలలో ఆర్‌డిఓ ఒక చక్కటి రూపురేఖలను తయారుచేసి, ఏర్పాట్లు అన్నీ కూడా వేగవంతంగా సాగుతున్నాయని బక్రీదు పండుగ ఏర్పాట్లు సాగుతున్నాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 16వ తేదీ ఉదయం కల్లా బారాషాహీద్ దర్గాలో బక్రీదు పండుగ ఏర్పాట్లు అన్నీ కూడా పూర్తవుతాయన్నారు. ఈద్గా కమిటీ సభ్యులను కూర్చోబెట్టి వారి సలహాలను, సూచనలను తీసుకోవడం జరిగిందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కమీషనర్ కూడా ఈద్గా కమిటీ సభ్యులు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నేరుగా వచ్చి నన్ను సంప్రదించవచ్చని (తరువాయి 4లో...)




# 5 ఏళ్ల తరువాత సిఎంను కలిశాం

## ముఖ్యమంత్రి చంద్రబాబుతో సచివాలయ మీడియా ప్రతినిధులు

## ఇకపై మీకు సచివాలయంలో చాలా పని ఉంటుంది

## మీడియా ప్రతినిధులతో సిఎం చంద్రబాబునాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి, జూన్ 13)**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల హామీల పై తొలి సంతకాలు పెట్టారు. అనంతరం ఇంటికి వెళుతున్న చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద మీడియా ప్రతినిధులను చూసి కారు ఆపారు. కారు దిగి ముందుకు వచ్చి మీడియా ప్రతినిధులను స్వయంగా పలుకరించారు. సీనియర్ రిపోర్టర్లను పేర్లతో పలకరించి ఎలా ఉన్నారు, ఏం చేస్తున్నారు. (తరువాయి 4లో...)

# పోలింగ్ జరిపిన తీరుపై కమిషనర్‌ను అభినందించిన కలెక్టర్ దినేష్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 13)**

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ బాగా జరిపారంటూ శభాష్ కమిషనర్ అంటూ పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు. గురువారం కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ రిసార్ట్‌లో ఆయన ఎన్నికల్లో పాల్గొన్న అధికారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. అందులో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి నగర పంచాయతీలో పోలింగ్ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహించిన కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డిని పోలింగ్ బాగా జరిపారంటూ అభినందించి ఆయనకు మెమొంటో, ప్రశంసా పత్రం కలెక్టర్ దినేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు, జిల్లా వ్యాప్తంగా పలువురు ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమిష్టి కృషితోనే జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతం

## జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)**




సమిష్టి కృషితోనే జిల్లాలో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఆర్‌ఓలు, వివిధ అంశాలకు సంబంధించిన నోడల్ ఆఫీసర్లు, ఏఆర్‌ఓలు, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో గురువారం కొత్తపట్నంలోని నల్లూరి గార్డెన్స్ రిసార్ట్స్ ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ప్రణాళిక రూపకల్పన, దాని అమలును నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. జిల్లాస్థాయి మొదలుకొని గ్రామ స్థాయి వరకు అధికారులకు, సిబ్బందికి ఈ దిశగా శిక్షణా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఎన్నికల ప్రక్రియ ముగియడంతోపాటు పోలింగ్ శాతంలో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఈ విధుల్లో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి ఆయన ప్రసంశాపత్రాలు అందజేశారు. కాగా, అధికారులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ఎప్పటికప్పుడు మార్గ

4

# బీజేపీ నాయకులను కలిసిన ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)

విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురంధేశ్వరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీని బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వైసీ యోగయ్య యాదవ్, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాయపాటి అజయ్, సింగోతు రాజేశ్ వర్మ, మాకినేని అమరసింహ, పల్లిబోయిన మధు యాదవ్, కటారి సుధాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కౌన్సిలర్ మృతి మాజీ ఎమ్మెల్యే కేపీ నివాళులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 13)

మార్కాపురం 23వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి ప్రసాద్ భౌతికకాయన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎమ్మెల్యే కందులను కలిసిన పొదిలి తహసీల్దార్ మహమ్మద్ జియా



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 13)

మార్కాపురం ఎమ్మెల్యే గా ఎన్నికైన కందుల నారాయణరెడ్డిని గురువారం మార్కాపురంలోని ఆయన నివాసంలో పొదిలి తహశీల్దార్ మహమ్మద్ జియా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట ఆర్ఐ సుబ్బారావు, ఆముదాలపల్లి వీఆర్ఓ అబ్దుల్ రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతం













నిర్దేశం చేయడం వలన తమ విధులను విజయవంతంగా నిర్వహించగలిగామన్నారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వలన శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలుగలేదన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి అధికారులందరూ కలెక్టర్ను, ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ అంటే సెంటిమెంట్



చెప్పిన దానికి వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బక్రీదు పర్వదినాన పార్ధనలు చేసే ముస్లిం సోదరులకు ఎక్కడా ఏ ఇబ్బంది కలగకుండా, నగరమా, గ్రామమా అని తేడా లేకుండా ఏర్పాట్లలో అధికార యంత్రాంగంతో కలసి స్థానిక శాసనసభ్యుడిగా అండగా ఉంటానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# 5 ఏళ్ల తరువాత సిఎంను కలిశాం

అని ఆప్యాయంగా అడిగారు. 5 ఏళ్ల తరువాత తాము సిఎంను కలిశామని, స్వేచ్ఛగా దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నామని మీడియా ప్రతినిధులు బదులిచ్చారు. రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఉండే తాము గత 5 ఏళ్లుగా సిఎంను కనీసం కలవలేకపోయామన్నారు. పాలనా అంశాలపై కూడా మాట్లాడలేదని రిపోర్టర్లు అభిప్రాయాలు వ్యక్తపరిచారు. సచివాలయంలో వార్తలు కవర్ చేసే తాము 5 ఏళ్ల తరువాత సిఎంను కలిశామని నవ్వుతూ అన్నారు. ఇక నుంచి మీకు చాలా పని ఉంటుంది అంటూ ముఖ్యమంత్రి వారితో అన్నారు. పాలనలో సమూల మార్పు ఉంటుందని, అన్ని చోట్లా మార్పు ఉండబోతుందని ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన మీడియా ప్రతినిధులకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ కలుద్దాం అంటూ ఉండవల్లి నివాసానికి వెళ్లారు.

# అభివృద్ధికి అడుగులు ఆయన సంతకం

## మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు
## రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు
## మూడో సంతకం రూ.4 వేలకు పెన్షన్ల పెంపు
## నాలుగో సంతకం అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ
## ఐదో సంతకం నైపుణ్యగణన
## జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)

ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్న వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మెగా డీఎస్సీపై ఆయన తొలి సంతకం, అనంతరం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రూ.4వేలకు పింఛన్ పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన ఫైళ్లపై మొత్తం 5 సంతకాలు చేయడం రాష్ట్ర అభివృద్ధికి తొలి అడుగులు అని ప్రకాశం జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజాపరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన వాగ్దానాల్లో మెగా డీఎస్సి ద్వారా ఎస్జీటీ 6,371, పీఈటీ:132, స్కూల్ అసిస్టెంట్స్:7725, టీజీటీ:1781, పీజీటీ:286, ప్రిన్సిపల్స్:52 మొత్తం:-16,347 టీచర్ పోస్టులు భర్తీ సంబంధించి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగు నింపారని కొనియాడారు. అదే విధంగా ప్రజలు వారి కష్టార్జితంతో కొన్న ఆస్తులకు రక్షణగా, వారి హక్కులను కాపాడుటం కోసం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేసి ప్రజల ఆస్తులకు చట్టబద్ధత కల్పించారని అన్నారు. వృద్ధులకు పింఛన్ 4000కు పెంచుతామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడో సంతకం చేసి వృద్ధులకు అండగా నెలకు 4వేల పింఛన్ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇతర గ్రామాల నుంచి పట్టణాలకు కూలి పనులు కోసం వచ్చే వారికి, నిరుపేదలకు ఆకలి తీర్చడం కోసం టిడిపి ప్రభుత్వం తీసుకు వచ్చిన అన్నా క్యాంటీన్లను గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి పేదవారిని ఇబ్బందులకు గురిచేసింది. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్లను పునరుద్దరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు చంద్ర బాబు నాయుడు నాలుగో సంతకం చేసి పేదవాడి ఆకలి తీర్చడంలో మానవత్వం చాటుకున్నారన్నారు. యువతలో నైపుణ్యాన్ని వెలికి తీసేం దుకు నైపుణ్య గణన ఫైల్ పై ఐదో సంతకం చేయడం రాష్ట్ర ప్రజలం దరికీ బాబుగారి ఇచ్చిన మాట ప్రకారం ప్రజా పాలన మొదలైందని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ఈ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు తీర్చే విధంగా ఉంటుందని నూకసాని బాలాజీ తెలిపారు.



# సీఎం చంద్రబాబుతో కలిసి శ్రీవారిని దర్శించుకున్న మంత్రి నారాయణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 13)

రాష్ట్ర మంత్రిగా పదవి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ గురువారం తిరుమల తిరుపతిలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులతో పాటు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ దంపతులతో కలిసి నారాయణ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. అనంతరం వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవ దేవుడి ఆశీస్సులు, దీవెనలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని డాక్టర్ పొంగూరు నారాయణ ప్రార్థించారు.

# ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి శుభాకాంక్షలు

భారీగా తరలివస్తున్న కోవూరు ప్రజలు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 13)

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసేందుకు నాయకులు, ప్రజలు భారీగా తరలివస్తున్నారు. ఈ తరుణంలో నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసం కోలాహలంగా మారింది. గురువారం కొడవలూరు మండలం రెడ్డిపాలెం, మానేగుంటపాడు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించారు. కోవూరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన ప్రశాంతిరెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి నాయకులను, కార్యకర్తలను అభినందించారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, వారి సహకారంతో గెలుపు సాధ్యమైందన్నారు.

# ఆశలన్ని ఆనం పైనే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆనంకు శుభాకాంక్షలు తెలిపిన పిఎన్ పల్లి టిడిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, జూన్ 13)

ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన ఆనం రామనారాయణ రెడ్డిని విజయవాడ లో కలిసిన మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామానికి చెందిన గిన్నె వెంకటేశ్వర్లు, మన్నే కొండారెడ్డి, పడచల శ్రీనివాసులు యాదవ్, పడచల రామయ్య (టీచర్ ), మన్నే కొండారెడ్డి,మన్నే వెంకట సుబ్బారెడ్డి, కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమశిల హై లెవల్ కెనాల్ నిర్మాణంలో భాగంగా 14ఏళ్లుగా పరిహారం కోసం ఎదురుచూస్తున్న నిర్వాశితులకు ఆనంకు మంత్రి పదవి రావడంతో ఆశలన్నీ ఆనం పైనే అంటూ అనందం వ్యక్తం చెస్తున్నారు.

# ఉపాధి హామీ చట్టం పనులు పున: ప్రారంభించాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 13)



ఎన్నికల నేపథ్యంలో వర్షాల కారణంగా ఆగిపోయిన ఉపాధి హామీ చట్టం పనులను పునఃప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో హనుమంతునిపాడు ఎంపీడీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతకొంతకాలంగా ఉపాధిహామీ పథకం పనులు గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు రైతులకు కొంత చేదువుడుగా నిలబడిందన్నారు. ఎన్నికలు జరుగుతున్న వేళ నూతన ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంలో అనేక గ్రామాలలో ఉపాధి పనులు నిలిచిపోయాయని ప్రభుత్వాలు మారుతున్న నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలను అమలు చేశారని నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకారం కూడా అయిపోయినందున వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు ప్రారంభించి కూలీలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత మూడు వారాలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వాలు సమ్మర్ ఎలివేషన్స్ మంచినీళ్లు మజ్జిగ సౌకర్యం లేకుండా చేశారని, పని ప్రదేశంలో మౌలిక వసతులు లేవని, సరైన పనిముట్లు నేటికీ అందించలేదని, ఉపాధి కూలీలకు ఇచ్చే ఇతర సౌకర్యాలు కట్ చేయడం ద్వారా కూలీలు నష్టపోయారని, నూతన ప్రభుత్వం పరిశీలించి ప్రతి కూలీకి 200 రోజులు పని కల్పిస్తూ రోజు వేతనం 600కు తగ్గకుండా అమలు చేయాలని, 30 రోజులు పని చేసిన ప్రతి జాబ్ కార్డుదారులకు పనిముట్లు పంపిణీ చేయాలని, మెడికల్ కిట్లు బట్టలు, సప్లై చేయాలని, పని ప్రదేశంలో చనిపోయిన ఉపాధి కూలీలకు 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్ల నిధులు ఉపాధి హామీ పథకానికి కేటాయించాలని, పని కావాలని కోరిన దరఖాస్తుదారునికి పని కల్పించుకుంటే నిరుద్యోగ భృతిని ఇవ్వాలని, మండేస్ 100 రోజులు అయిపోయిన కూలీలకు తిరిగి పని కల్పించాలని పై అంశాలు అన్నిటినీ ప్రభుత్వం పరిశీలన చేసి అమలు చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధి కూలీల సంఘం నాయకులు కత్తి మత్తయ్య, వినయ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ వర్కర్స్‌ని రెగ్యులర్ చేయాలి

ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్

రాష్ట్ర అధ్యక్షుడు చౌటిపల్లి రామగోపాల్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)

ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (భారతీయ మస్దూర్ సంఘం అనుబంధం) రాష్ట్ర సర్వసభ్య సమావేశం స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చౌటిపల్లి రామగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబశివరావు, రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస బాబు, ఆర్ బంగారయ్య పాల్గొన్నారు. తొలుత ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున మూడోసారి భారత ప్రధానిగా ఎన్నికైన నరేంద్ర మోడీ గారికి మరియు నాలుగోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా




బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడుకి అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్స్ వర్కర్స్‌ని రెగ్యులర్ చేయాలని, వారికి 2022 నుండి రావాల్సిన బకాయిలు తక్షణమే వెల్లడించాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టంగా సాంబశివరావు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ కు సమాన పనికి సమన్వేతను కల్పించాలని తెలిపారు. విద్యుత్ సంస్థలు పనిచేయుచున్న ఉద్యోగులకు అన్లిమిటెడ్ మెడికల్ ఫెసిలిటీ కల్పించాలని, 1999 నుంచి 2004 వరకు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న కార్మికులకు జీపీఎఫ్ పెన్షన్ కనిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు, దామచర్ల చిత్రపటాలకు క్షీరాభిషేకం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ చిత్రపటాలకి తెలుగు యువత పాలాభిషేకం చేశారు. మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ ఒంగోలు పాత మార్కెట్ అంబేద్కర్ విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు, జనార్ధన్ చిత్రపటాలకు తెలుగు యువత అధ్యక్షుడు ముత్తల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా యువత అధ్యక్షుడు మొక్కల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైతే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీలు ఇచ్చిన తెలుగుదేశం పార్టీ ఈ రోజు వాటి ఆమరణ దిశగా అడుగులు వేయడమే గాక ముఖ్యమైన ఐదు ఫైల్స్ మీద సంతకం పెట్టడం కూడా జరిగింది. అందులో భాగంగానే గురువారం మెగా డీఎస్సీ తొలి సంతకంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంత ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలనుకుంటున్నారో చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమిన్ నమ్మి అధికారం అప్పజెప్పిన రాష్ట్రంలోని ప్రజానీకానికి ఒంగోలు నియోజక వర్గంలోని ప్రజలందరికీ మా తెలుగు యువత తరఫున, దామచర్ల జనార్ధన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ముత్తన నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జి శేఖర్, తెలుగు యువత అధికార ప్రతినిధి బి దయానంద్ , కే పవన్,ముత్తన బాలు తొట భరత్ మందీప్, సుధా, సిహెచ్ మోరిష్, ఎస్కే సాదిక్, బాజీ, వెంకటేష్, సుభాని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు.





# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సృజన






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 13)


మలేరియా నివారణ మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి పట్టణంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సృజన ఆధ్వర్యంలో మలేరియా వ్యాధి నివారణపై ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా బోధకాలు, మెదడు వాపు వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వ్యాధి సోకిన వారిలో చలి జ్వరము తలనొప్పి, కండరాల నొప్పులు నీరసంగా ఉండటం ఉంటుందని అన్నారు. వ్యాధి సోకకుండా జాగ్రత్తలు పాటించాలని దోమలు మన పరిసరాల్లో ఉండకుండా చూడాలని దోమతెరలు వాడటం స్ప్రేలు మస్కిట్ కాయలు వాడటం వలన దోమలు బారిన పడకుండా కాపాడుకోవచ్చున్నారు. అలాగే కిటికీలకు, తలుపులకు నెట్లు బిగించుకోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మలేరియా సీజనల్ వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు,టి బి యూనిట్ సూపర్ వైజర్ బాబురావు, హెల్త్ సూపర్వైజర్ ఉమామహేశ్వరరావు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,జి ఎస్అండ్‌జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఎ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం



## పట్టించుకోని పంచాయతీ అధికారి
## ఈ దుర్గంధం మేం భరించలేం బాబోయ్
## ప్రేక్షక పాత్ర పోషిస్తున్న కార్యదర్శి
## పారిశుధ్యంపై చర్యలు చేపట్టని అధికారి
## కనీసం బ్లీచింగ్ పౌడర్ ని కూడా చల్లని దృశ్యం
## శాంతి హాలు ఎదురుగా పెద్ద కాలువలో పేరుకుపోయిన పారిశుధ్యం
## ఇక పంచాయతీలో డ్రైనేజీ కాలువల పరిస్థితి ఏమిటి





**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 13)**

సింగరాయకొండ మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పూర్తిగా లోపించడంతో గ్రామపంచాయతీ ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం లేకపోలేదు. సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యాలయానికి వెనుక భాగాన కూత వేటు దూరములో ఉన్న రోడ్డు ప్రక్కన శాంతి థియేటర్ ఉంది దాని ముందు పెద్ద డ్రైనేజీ కాలువ ఉంది. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే డ్రైనేజీ వాటర్ ఈ కాలువ ద్వారా దిగువ ప్రాంతానికి డ్రైనేజీ వాటర్ పోతుంటాయి అందులో చెత్తా,చెదారం ఖాళీ డబ్బాలు సంచులు కాగితాలు తదితర వ్యర్థ పదార్థాలు కూడా ఈ కాలువలో ఉంటాయి. వీటన్నిటిని గ్రామపంచాయతీ కార్యదర్శి శుభ్రం చేయించవలసింది పోయి నాకు పట్టింది కాదంటూ కార్యదర్శి ప్రేక్షక పాత్ర పోషించడం కొసమెరుపు. కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లిన పాపాన కూడా పోలేదు. శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న రోడ్డుమీద నిత్యం వేలకి వేలాదిమంది ప్రజలు ప్రయాణికులు వాహనదారులు ప్రతిరోజు రాకపోకలు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణం చేస్తుంటారు. భరించలేక ప్రజలు ముక్కు మూసుకుని ఆ గమ్యం దాటవలసిన పరిస్థితి దాపురించింది. గ్రామపంచాయతీ కార్యదర్శులు మాత్రం ప్రతినిత్యం అదే రోడ్డు మీద ఆ డ్రైనేజీ కాలువ దుస్థితిని చూస్తూ పోతున్నాడే తప్ప కనీసం పారిశుధ్య కార్మికుల ద్వారా శుభ్రం చేయించిన దాఖలాలు కూడా లేవని గ్రామపంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే పంచాయతీ కార్యదర్శి మాత్రం పారిశుధ్య కార్మికులకు చెప్పి శుభ్రం చేయించినట్లయితే కార్మికులు ఆయన చెప్పిన మాట ప్రకారం ఫలానా చోట పని చేయండి అని కార్యదర్శి చెబితే కార్మికులు తూచా తప్పకుండా కార్యదర్శి చెప్పిన మాట ప్రకారం పారిశుధ్య కార్మికులు వారి విధులు సక్రమంగా నిర్వహి స్తుంటారు. కాని అందుకు పూర్తి భిన్నంగా కార్యదర్శి వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డీపీవో, డిఎల్‌పిఓ వెంటనే సింగరాయకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవహారంపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

### తొలి సంతకం మెగా డిఎస్సీ పైనే
### టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 13)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 16 వేల పై చిలుకు పోస్టులతో మెగా డిఎస్సీ విడుదల చేస్తూ తొలి సంతకం చేసి నిరుద్యోగుల కోరిక తీర్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష అన్నారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నారా చంద్రబాబునాయుడు మెగా డిఎస్సీ పైనే తొలి సంతకం చేయడం పై ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మాయ మాటలు చెప్పి యువతను మోసం చేశాడన్నారు. విద్యార్థుల జీవితాలను నాశనం చెయ్యడమే జగన్ మోహన్‌రెడ్డి నైజమన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువతకు పెద్ద పీట వేశారని తెలిపారు. గతంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువత కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెట్టిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకి యువత తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకల పై విచారణ జరిపించాలి

### ఆర్ఎస్‌యు నిరసన
### రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈదుపల్లి నాగరాజు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 3)**

నీట్ పరీక్ష ఫలితాలపై సమగ్ర విచారణ జరపాలని బంగోలు నగరంలోని స్థానిక అప్సర సర్కిల్ ప్రాంగణంలో గురువారం ఆర్ ఎస్‌యు ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఈదుపల్లి నాగరాజు మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో మెడికల్ విద్యను అభ్యసించడానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 4వ తేదీన ఈ పరీక్ష ఫలితాలలో 67 మంది విద్యార్థులకి 720కి 720 మార్కులు వచ్చి జాతీయస్థాయిలో మొదటి ర్యాంక్ రావడం దీనిలో ఏడుగురు విద్యార్థులు ఒకే సెంటర్లో ఉండడం అనేక అనుమానాలు ఉన్నాయి. జూన్ 14 విడుదల కావల్సిన నీట్ పరీక్షా ఫలితాలని జూన్ 4న దేశవ్యాప్తంగా ఎన్నికలు ఫలితాల్లో భాగంగా హడావుడిలో ఉంటే అదే రోజు విడుదల చేయడం అనుమానాలకు గురిచేస్తుంది. దీనిపైన ఇప్పటికే దేశవ్యాప్తంగా నీట్ రాసినటువంటి విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే నీట్ పరీక్షాలను నిర్వహించినటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పై సమగ్ర విచారణను సిట్టింగ్ జడ్జితో జరిపించాలని 24 లక్షల మంది మెడికల్ విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని, మెడికల్ విద్యతో వ్యాపారాన్ని ఆపి జాతీయస్థాయిలో నీట్ పరీక్షలు రద్దు చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్ యూనియన్‌గా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర విద్యార్థులు ఆర్ ఎస్ యు నాయకుడు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

### ఎమ్మెల్యే ఉగ్ర






**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 13)**

ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో గురువారం తనను కలిసిన అధికారులతో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం పేదలకు వరమని, ఆ పథకం నిర్వహణలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. ఉపాధి పనులను ఎక్కడా అపవద్దని సజావుగా జరిగేలా చూసి వలసల నివారణకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. విధి నిర్వహణలో అధికారులు అలసత్వం తగదన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం కనిగిరి వచ్చిన ఎమ్మెల్యే ఉగ్రను నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వివిధ శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాఖల వారి అధికారులు వారి సిబ్బందిని ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. అమరావతి గ్రౌండ్ అధికారులతో కోలాహలంగా మారింది.

# ఒంటరి మహిళకు ఉపాధి కల్పించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 13)**

ఒంగోలులో కార్పెంటర్‌గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న వీరబ్రహ్మం మూడు నెలల క్రితం ప్రమాదంలో చనిపోయాడు. భర్త చనిపోయిన తర్వాత ఇద్దరు పిల్లలతో ఇబ్బంది పడుతూ ఇల్లు గడప లేని నడపలేని పరిస్థితిలో ఉన్న భవానికి ప్రవాస భారతీయుడు మింది శ్రీనివాసరావు, పవన్ మండవ సహకారంతో 32 వేల రూపాయల్లో కర్రీస్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగింది. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారం సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురలీకృష్ణ గారి చేతుల మీదుగా అంజయ్య రోడ్ లో దుర్గా కంటి ఆస్పటల్ పక్కన కర్రీస్ పాయింట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ షహనాజ్, ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాషా,ఎస్ ఎమ్ ఎమ్ ఫుడ్స్ అధినేత మహబూబ్, నేరేళ్ల శ్రీనివాసరావు, కోచూరి శ్రీదేవి, జనసేన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆనం మంత్రిగా ప్రమాణం కటారి ఆనందం



**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, జూన్ 13)**

ఆత్మకూరు నియోజకవర్గ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపికి కీలక భూమిక పోషించిన ఆనం కోటరీలో మర్రిపాడు మాజీ ఎంపీపీ కటారి రమణయ్య ఒకరు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా మండల ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచి ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచి పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎ నింపిన పడమటి నాయుడు పల్లి పంచాయితీ కుంటనేల్లి గ్రామానికి చెందిన మర్రిపాడు మండల మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, తమ నాయకుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి ఆత్మీయ సన్మానం నిర్వహించి ఆనందాన్ని పంచుకుంటున్న దృశ్యం వెలుగు కంటపడింది.

# రోజూ ఓ స్పూన్ నెయ్యి తీసుకుంటే శరీరంలో వచ్చే మార్పులివే..



మంచి ఆహారమే.. మంచి ఆరోగ్యం అని చెప్పొచ్చు. ఆరోగ్యంగా ఉండడంలో నెయ్యి కీ రోల్ పోషిస్తుంది. ఇందులో భాగంగా వర్షాకాలంలో హెల్త్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మంచి ఆహారం తీసుకోవాలి. ఈ సీజన్‌లో ఎక్కువగా ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే మన ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. దాని కోసం ఇమ్యూనిటీని పెంచే నెయ్యి తీసుకోవాలి. నిజానికీ ఈ టైమ్‌లో రోజుకో స్పూన్ నెయ్యి తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.

**ఇమ్యూనిటీ..**నెయ్యి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. నెయ్యిలో కొవ్వులో కరిగే విటమిన్స్ డి, కె, ఇ, ఎలు ఉన్నాయి. నెయ్యిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇతర ఆహార పదార్థాల నుండి పోషకాలను గ్రహించడంలో సాయం చేస్తుంది. ఇవన్నీ ఇమ్యూనిటీని పెంచుతాయి. వర్షాకాలంలో వ్యాధులు సర్వసాధారణం. నెయ్యి తీసుకుంటే వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.



**నెయ్యి తింటే బరువు పెరుగుతారా..??**

**జీర్ణ సమస్యలు..**

అదే విధంగా, ఈ టైమ్‌లో జీర్ణ సమస్యలు కూడా ఉంటాయి. గ్యాస్ అసిడిటీ సమస్యలకి నెయ్యి ఔషధం. ఇందులో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. పెద్దప్రేగు కణాలు తమకి ఇష్టమైన శక్తి వనరుగా బ్యూట్రిక్ యాసిడ్‌ని వాడతాయి. ఉదయమే ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టీస్పూన్ నెయ్యి కలిపి తీసుకుంటే మలబద్ధకం నుండి రిలాక్స్ అయి జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది.

**జుట్టు, చర్మానికి..**నెయ్యి చర్మం, జుట్టుకి చాలా మంచిది. వర్షాకాలంలో ఇది కూడా అవసరమే. జ్ఞాపకశక్తిని పెంచేందుకు హెల్ప్ అవుతుంది. దీనిని తీసుకోవడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుంది.

**బరువు తగ్గడం..**నెయ్యిలో మంచి ఫ్యాట్స్ ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. దీనిని తీసుకున్న తర్వాత జీర్ణక్రియ బలంగా మారుతుంది. అతిగా తినకుండా కూడా ఉంటారు.

# బ్రకోలీ తింటే ఈ 4 సమస్యలు దూరం..



కూరగాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. బ్రకోలీ క్యాబేజీ కుటుంబానికి చెందినవి. ఇవి మార్కెట్‌లో రకరకాల రంగుల్లో ముఖ్యంగా గ్రీన్, పర్పుల్ కలర్స్‌లో దొరుకుతాయి. ఇందులో ఎన్నో పోషకాలు దొరుకుతాయి. వీటిని మనం అనేక రకాలుగా తీసుకోవచ్చు. బ్రకోలీని ఉడికించి లేదా వండకుండా కూడా సలాడ్‌లా తీసుకోవచ్చు. వీటిని తినడం వల్ల కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

**చర్మానికి..**బ్రకోలీని తింటే చర్మానికి చాలా మంచిది. చర్మాన్ని ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుతుంది. దీనికి కారణం బ్రకోలీ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి వృద్ధాప్య ఛాయల్ని దూరం చేస్తుంది.

**హైడ్రేషన్..**బ్రకోలీలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దాదాపు ఇందులో 92 శాతం నీరు ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. వేడి వాతావరణంలో డీహైడ్రేషన్ నుంచి బయటపడేందుకు ఇది చాలా మంచిది.



**కిరణాల నుంచి రక్షణగా..**

బ్రకోలీలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్ ఉంటాయి. ఇవన్నీ హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి. బ్రకోలీ తింటే హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్ సమస్య తీరుతుంది.



**కంటి ఆరోగ్యం..**కంటి ఆరోగ్యాన్ని కాపాడడంలో బ్రకోలీ ముందుంటుంది. దీనిని తీసుకోవడం వల్ల దృష్టి సమస్యలు కొంతవరకూ తగ్గుతాయి.

ఇమ్యూనిటీని పెంచడంలో కూడా బ్రకోలీ చాలా మంచిది. రెగ్యులర్‌గా డైట్‌లో చేర్చుకుంటే చాలా మంచిది. అయితే, థైరాయిడ్ ఉన్నవారు తినకపోవడమే మంచిది.

# తిన్న తర్వాత గుండెల్లో మంటగా ఉంటుందా.. వీటిని తాగండి..

కొంతమందికి తిన్న వెంటనే గుండెల్లో మంటగా ఉంటుంది. గొంతు, ఛాతీ నొప్పిగా, మండినట్లుగా ఉంటుంది. దీనికి ముఖ్య కారణం అసిడిటీ. ఇది కడుపులోని గ్యాస్ట్రిక్ గ్రంథి నుండి అధిక యాసిడ్ స్రావం వల్ల వస్తుంది.

**కడుపు నొప్పికి కారణాలు..**ఆమ్లత్వం కారణంగా కడుపులో చికాకు ఉంటుంది. దీనికి కారణాలు.. ఎక్కువసేపు ఆకలితో ఉండడం. టీ, కాఫీలు తాగడం, నూనె, మసాలా ఫుడ్స్ తినడం, ధూమపానం, మద్యం తీసుకోవడం. దీని వల్ల అసిడిటీ పెరిగి కడుపు నొప్పి వస్తుంది. ఈ సమస్య నుండి రిలీఫ్ అవ్వాలంటే ఏం చేయాలంటే..

**గ్యాస్ అసిడిటీని తగ్గించే టిప్స్..??**

**అల్లం..**అల్లం రసం తక్కువ మొత్తంలో తీసుకుంటే ఆహారం జీర్ణమవుతుంది. ఇది కడుపులో మంట నుండి ఉపశమనం అవుతుంది. మీరు అల్లం టీని తాగొచ్చు.

**నిమ్మరసం..**ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం, ఓ చెంచా తేనె కలపండి. దీనిని తాగితే కడుపులో ఉత్పత్తి అయ్యే యాసిడ్ తగ్గుతుంది.

**సోంపు..**సోంపు తిన్నా కూడా కడుపులో చల్లగా ఉంటుంది. తిన్న తర్వాత కాస్తా సోంపుని నమిలి తినండి. లేదా నీటిలో మరిగించి తీసుకోండి. రాత్రి నీటిలో సోంపు వేసి నానబెట్టి ఉదయాన్నే తాగాలి. సోంపు బదులు జీలకర్ర కూడా వాడొచ్చు.





**చల్లని పాలు..**చల్లని పాలు తీసుకుంటే కూడా కడుపులో ఇబ్బంది తగ్గుతుంది. చక్కెర కలపని ఓ గ్లాసు చల్లని పాలు తాగాలి. రాత్రి పడుకునే ముందు తాగితే రిజల్ట్ ఉంటుంది.



**మజ్జిగ..**మజ్జిగ కడుపుని చల్లగా చేస్తుంది. ఓ గ్లాసు మజ్జిగలో కొద్దిగా నల్ల ఉప్పు, వేయించిన జీలకర్ర పొడి కలిపి తాగండి. దీని వల్ల కడుపులోని ఆమ్లత్వం తగ్గుతుంది.

**తులసి..**కొన్ని తులసి ఆకులని నమిలి తీసుకోవడం వల్ల గుండెల్లో మంట నుండి ఉపశమనంగా ఉంటుంది. దీనిని నీటిలో వేసి మరిగించొచ్చు. లేదా టీలా చేసుకుని తాగొచ్చు.

# ఈ ఆసనాలు చేస్తే జుట్టు తెల్లబడడం తగ్గి పొడుగ్గా పెరుగుతుందట..



యోగా ఆరోగ్యానికి చాలా మంచిది. కొన్ని ఆసనాలు రెగ్యులర్‌గా చేయడం వల్ల తలలో రక్తప్రసరణ మెరుగ్గా అవుతుంది. ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. దీని వల్ల జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. దీని గురించి %ఈజీ **యోగాతో బెనిఫిట్స్..**యోగా చేయడం వల్ల చాలా లాభాలున్నాయి. అందులో ఒత్తిడి తగ్గడం, రక్త ప్రసరణ మెరుగవుతుంది.

**హార్మోన్స్ బ్యాలెన్స్ అవ్వడం**

**తెల్లజుట్టుని తగ్గించడం**

వీటన్నింటి వల్ల ఒత్తిడి తగ్గి జుట్టు రాలడం, తెల్లబడే సమస్య తగ్గుతుంది. దీంతో పాటు.. బ్రీథింగ్ వర్కౌట్స్, ధ్యానం, మైండ్‌ఫుల్‌నెస్ పద్ధతుల ద్వారా ఒత్తిడి తగ్గి జుట్టు రాలడం, జుట్టు నెరసిపోవడం, జుట్టు పెరుగుదలకి హెల్ప్ చేస్తుంది. దీంతోపాటు ఇమ్యూనిటీని మెరుగ్గా చేసి, జీర్ణక్రియని మెరుగ్గా చేస్తుంది. మొత్తం అందుకోసం ఏయేయ ఆసనాలు ఉన్నాయో తెలుసుకోండి.

**ఫార్వర్డ్ బెండ్..**ఈ ఆసనం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. నాడీ వ్యవస్థ ఉత్తేజితమవుతుంది. విశ్రాంతిని ప్రోత్సహించి ఒత్తిడిని తగ్గిస్తుంది. దీని వల్ల జుట్టు పెరుగుతుంది.

**సర్వాంగాసనం..**ఈ ఆసనం చేయడం వల్ల తలకి రక్త ప్రసరణ పెరిగి జుట్టు కుదుళ్ళకి పోషణ అందుతుంది. హెల్దీగా జుట్టు పెరుగుదలకి కీలక హార్మోన్స్‌ని కంట్రోల్ చేసి ఒత్తిడిని తగ్గించేందుకు హెల్ప్ చేస్తుంది.






**అధోముఖ స్వనాసన..**ఈ భంగిమ తలలో రక్తప్రసరణని పెంచి జుట్టు పెరుగుదలని ప్రేరేపిస్తుంది. దీనిని చేయడం వల్ల ఒత్తిడి నుంచి రిలాక్స్ అవుతారు. ఇది జుట్టు పెరిగేందుకు హెల్ప్ చేస్తుంది.

**ఉష్టాసన..** ఈ ఆసనం చేయడం వల్ల ఛాతీ ఎక్స్‌పాండ్ అవుతుంది. తలలో రక్త ప్రసరణని పెంచుతుంది. ఒత్తిడి, ఆందోళనని తగ్గిస్తుంది. జుట్టు ఆరోగ్యానికి హెల్ప్ చేస్తుంది.

**హెడ్ స్టాండ్..**దీనినే శీర్షాసన అంటారు. దీని వల్ల తలకి రక్తప్రసరణని పెంచి విలోమ భంగిమ, జుట్టు కుదుళ్ళకి పోషకాలు, ఆక్సీజన్ అందుతుంది. దీని వల్ల జుట్టు పెరుగుతుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. హెల్దీ జుట్టుకి అవసరమైన హార్మోన్స్‌ని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తుంది.

**శవాసన..**ఈ ఆసనం చేయడం వల్ల విశ్రాంతి పెరుగుతుంది. ఒత్తిడి తగ్గుతుంది. మొత్తం ఆరోగ్యం మెరుగ్గా మారతూంది. ఒత్తిడిని తగ్గించి జుట్టుని పెంచుతుంది. రెగ్యులర్‌గా చేయడం వల్ల జుట్టు సమస్యలు దూరమై జుట్టు పొడుగ్గా పెరుగుతుంది.



# వాస్తవాలు తెలుసుకోండి.. సినిమా రైట్స్ ట్వీట్‌పై విష్వక్



విష్వక్ సేన్ హీరోగా దర్శకుడు రవితేజ ముళ్లపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'మెకానిక్ రాకీ' . ఈ సినిమా పంపిణీ హక్కుల గురించి ఒకరు ఎక్స్ (ఇంతకుముందు ట్విటర్) వేదికగా పోస్ట్ పెట్టగా విష్వక్ స్పందించారు. 'మెకానిక్ రాకీ' రైట్స్‌ను ఇంకా విక్రయించలేదని, వాస్తవాలు తెలుసుకోండంటూ రిప్లై ఇచ్చారు. ఏమైందంటే?

ఈ చిత్రానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ రైట్స్ (ఆలిండియా)ను సొంతం చేసుకున్నట్లు ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ సోషల్ మీడియా వేదికగా మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు ఓ పోస్టర్ విడుదల చేసింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు కలిపి రూ. 8 కోట్లకు ఈ సినిమా పంపిణీ హక్కులను ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ కొనుగోలు చేసిందంటూ సదరు వ్యక్తి ట్వీట్ చేయగా విష్వక్ రియాక్ట్ అయ్యారు. హక్కులు పొందామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ విష్వక్ విక్రయించలేదనడంతో ఆయన అభిమానులు, సినీ ప్రియుల్లో సందిగ్ధత నెలకొంది. 'ఇదో కొత్తరకం ప్రచారం' అని కొందరు నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. విష్వక్‌కు ఇది 10వ చిత్రం. మీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

# మరోసారి అలరించేందుకు సిద్ధమైన 'ధమాకా' జోడి..

'ధమాకా'తో సందడి చేసిన రవితేజ-శ్రీలీల జోడి ఇప్పుడు మరోసారి రిపీట్ కానుంది. రవితేజ హీరోగా కొత్త దర్శకుడు భాను భోగవరపు ఓ సినిమాను తెరకెక్కించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అది ప్రచారంలో ఉంది. ఈ సినిమా నేడు పూజా కార్యక్రమాలతో మొదలైంది. శ్రీలీల క్లాప్ కొట్టి రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో షేర్ అవుతున్నాయి.

రవితేజ నటిస్తున్న 75వ సినిమా కావడంతో ఈ సినిమా ఆయనకు ప్రత్యేకం కానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాను ప్రకటించినప్పుడే దీని గురించి రవితేజ పోస్ట్ పెడుతూ 'ధూమ్ ధామ్ దావత్' గ్యారంటీ అని పేర్కొన్నారు. దీంతో ఇందులో ఆయన మరోసారి మాస్ మహారాజ్‌లా కనిపిస్తారా అని అభిమానులు అనుకుంటున్నారు. ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న భాను భోగవరపు గతంలో చిరంజీవి హీరోగా వచ్చిన 'వాల్తేరు వీరయ్య'కు మాటల రచయితగా పని చేశారు. ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. దీనితో పాటు రవితేజ.. గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. వీళ్లిద్దరి కాంబోలో రానున్న నాలుగో చిత్రమిది.



# రామోజీ ఫిల్మ్‌సిటీలో శరవేగంగా పుష్ప 2



'పుష్ప' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో పుష్పరాజ్ చేసిన సందడి అంతా ఇంతా కాదు. ఇదే పాత్రకు జాతీయ ఉత్తమ నటుడి పురస్కారం కూడా అందుకున్నారు అల్లు అర్జున్. దీంతో రెట్టించిన ఉత్సాహంతో 'పుష్ప 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో శరవేగంగా జరుగుతోంది. గ్రామీణ నేపథ్యంలో సాగే సన్నివేశాలతో పాటు కొన్ని కీలక సీన్లను తెరకెక్కిస్తోంది చిత్రబృందం. అల్లు అర్జున్‌తో ఇతర పాత్రధారులపై ఈ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. రష్మిక కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు.



# సినిమాల్లోకి రావాలని కలలేమీ కనలేదు

'నటన అనేది నా చిన్ననాటి కల కాదు, విధి నన్ను ఈ రంగంలో అడుగుపెట్టేలా చేసిందంతే' అని అంటోంది మృణాల్ ఠాకూర్. వరుస అవకాశాలను అందుకుంటున్న ఈ భామ తాజాగా ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నటన అనేది నా చిన్ననాటి కల కాదు, విధి నన్ను ఈ రంగంలో అడుగుపెట్టేలా చేసిందంతే' అని అంటోంది మృణాల్ ఠాకూర్. వరుస అవకాశాలను అందుకుంటున్న ఈ భామ తాజాగా ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాల్ని తన అభిమానులతో పంచుకుంది. 'నా బాల్యమంతా వివిధ పట్టణాలకు తిరగడానికే సరిపోయింది. అలా మారడం వల్ల కొత్త వాతావరణాలకి అనుగుణంగా అలవాటు పడిపోవడం బాధించలేదు. నేను దాదాపు 10నుంచి 11 పాఠశాలలు మారి ఉంటానేమో. స్కూళ్లు మారినప్పుడు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడం అంత సులభం కాదు' అని అంది. 'నేను నటిగా ఎదగాలనేది నా కల కాదు. కానీ, విధి నన్ను ఈ వైపుకి నడిపించింది. అదే నన్ను డిగ్రీలో బ్యాచిలర్ ఆఫ్ మాస్ మీడియా చేయడానికి దారితీసింది. అక్కడే నటన పట్ల నాకున్న అభిరుచిని తెలుసుకున్నా. ఆడిషన్స్ నటనపై మరింత ఆసక్తిని పెంచాయి. నేనీ రంగంలోకి రావాలని నా స్నేహితులు కూడా ఎప్పుడూ ప్రోత్సహించేవారు' అని చెప్పుకొచ్చింది. 'లవ్ సోనియా'లోని ఆమె పోషించిన పాత్ర తన నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి మాత్రమే కాదు, ప్రతి చిత్రంలో చేసే పాత్రతో మర్చిపోలేని ముద్ర వేయడానికి కారణమైందంటూ ముగించింది మృణాల్.

# ముందే వస్తున్నాడు



క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు 'దేవర' విడుదల తేదీలో మార్పు చోటుచేసుకుంది. అనుకున్న సమయానికంటే ముందుగానే ప్రేక్షకుల ముందుకురానుంది. సెప్టెంబరు 27న 'దేవర' పార్ట్ 1ను రిలీజ్ చేయనున్నట్టు చిత్ర బృందం గురువారం అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది .

'జనతా గ్యారేజ్' తర్వాత హీరో ఎన్టీఆర్- డైరెక్టర్ కొరటాల శివ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రమిది. జాన్వీ కపూర్ ఈ మూవీతోనే టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ వేసవిలోనే తొలి భాగం విడుదల కావాల్సిఉండగా అక్టోబరు 10కి వాయిదా పడింది. పనులు శరవేగంగా జరుగుతుండడంతో 'దేవర' టీమ్ సెప్టెంబరు 27ని ఖరారు చేసినట్టు తెలిసింది. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంత నేపథ్య కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. చిత్రీకరణ ముగింపు దశలో ఉంది.మరోవైపు, పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఓజీ'సెప్టెంబరు 27నే ఫిక్స్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇంకా చిత్రీకరణ మిగిలిఉంది. 'దేవర' ప్రకటనతో 'ఓజీ' వాయిదా పడినట్టే అని స్పష్టమవుతోంది.

# క్లాప్...క్లాప్



నాణ్యమైన తెలుగు కథలకి కేరాఫ్‌గా మారింది ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్. ఈ వేదిక నుంచి అలరించడమే లక్ష్యంగా మరో కొత్త చిత్రం ప్రారంభమైంది. ప్రముఖ యూ ట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్, మలయాళ కథానాయిక అనఘా అజిత్ జంటగా ఆ చిత్రం రూపొందుతోంది.

నాణ్యమైన తెలుగు కథలకి కేరాఫ్‌గా మారింది ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్. ఈ వేదిక నుంచి అలరించడమే లక్ష్యంగా మరో కొత్త చిత్రం ప్రారంభమైంది. ప్రముఖ యూ ట్యూబర్ షణ్ముఖ్ జస్వంత్, మలయాళ కథానాయిక అనఘా అజిత్ జంటగా ఆ చిత్రం రూపొందుతోంది.

పవన్ సుంకర దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీధర్ మారిసా నిర్మాత. ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. దర్శకుడు వివేక్ ఆత్రేయ చిత్రబృందానికి స్క్రిప్ట్‌ని అందించగా, ప్రవీణ్ కాండ్రేగుల క్లాప్‌నిచ్చారు. బెక్కం వేణుగోపాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు. సుబ్బు.కె, అవినాష్ వర్మ గౌరవ దర్శకత్వం వహించారు. త్వరలోనే చిత్రీకరణ ప్రారంభిస్తున్నట్టు చిత్రబృందం తెలిపింది. ఆమని, ఆర్జే శరణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కృష్ణచేతన్, ఛాయాగ్రహణం: అనూష్ కుమార్.

# నా కెరీర్‌లోనే బెస్ట్ సినిమా ఇది.. 'ఇండియన్-2'లో తన పాత్రపై రకుల్ కామెంట్స్

కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'భారతీయుడు 2' . వీళ్లిద్దరి కాంబినేషన్‌లోనే వచ్చిన హిట్ సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఇందులో రకుల్ ప్రీత్ సింగ్ కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన పాత్ర గురించి తెలిపారు.

'నా కెరీర్‌లోనే 'ఇండియన్-2' బెస్ట్ సినిమా అవుతుంది. ఇందులో నా పాత్ర అంత గొప్పగా ఉంటుంది. నా నిజ జీవితానికి దగ్గర పోలిక ఉంది. ఎంతో ఆత్మవిశ్వాసం ఉన్న మహిళగా కనిపిస్తాను. ఇప్పటి వరకు ఇలాంటి పాత్రలో నటించలేదు. ఈ సినిమా షూటింగ్ మొత్తం గొప్ప అనుభూతినిచ్చింది. శంకర్ వంటి అగ్ర దర్శకులతో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా విశేషాలను మీతో పంచుకోవాలని చాలా ఆసక్తిగా ఉంది. దానికి ఇంకా సమయం పడుతుంది' అని తెలిపారు.

### దళపతి విజయ్ మంచి మనసు.. వారికి సన్మానం చేయనున్న హీరో

ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా జులై 12న విడుదల కానుంది. 1996లో శంకర్ దర్శకత్వంలో వచ్చి సంచలనం సృష్టించింది 'భారతీయుడు'. సేనాపతి పాత్రలో కమల్ ఆహార్యం, నటన ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'భారతీయుడు 2' మరోసారి మ్యాజిక్ చేసేందుకు సిద్ధమైంది. ఇది విడుదలైన వెంటనే మూడో భాగానికి సంబంధించిన నిర్మాణాంతర పనుల్ని మొదలు పెట్టనున్నారు.

యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో కమల్ హాసన్‌తో పాటు సిద్ధార్థ్, కాజల్ అగర్వాల్, ప్రియా భవానీ శంకర్, ఎస్‌జే సూర్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో మనీషా కొయిరాల కూడా కనిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. శంకర్‌తో ఆమె దిగిన ఫొటో వైరల్ కావడంతో మనీషా కూడా అతిథిపాత్రలో నటించారని టాక్ వినిపిస్తోంది.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com